# గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ

"బావగారూ... మా అమ్మాయిని చూసారు కదా! మరి... మీ అభిప్రాయమేంటో చెబితే మనం మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చు..." నవ్వుతూ అన్నాడు... పెళ్లికూతురు తండ్రి గోపాలం.

"ఏఁవండీ... అమ్మాయి మహాలక్ష్మిలా వుంది. మన అబ్బాయికి చక్కటి ఈడూ, జోడులా ఉంటుంది. నాకైతే నచ్చింది. మరి... మీరేమంటారు?" భర్త చెవిలో సన్నగా గొణిగింది సావిత్రమ్మ.

"సర్లే... నీకూ, నాకూ నచ్చితే సరిపోతుందా ఏఁవిటి? నచ్చాల్సింది... మన వంశీకి!" భార్యతో చిన్నగా అని, పక్కనే కూర్చున్న కొడుకు వైపు జరిగి అతడికి మాత్రమే వినిపించేట్లుగా అన్నాడు వెంకట్రావు.... "ఏరా వంశీ... మీ అమ్మా, నేనూ కలిసి ఈ అమ్మాయిని మా కోడలుగా ఓ.కె. చేసేసాం. మరి... నీ ఒపీనియనేంటి?"

వంశీకృష్ణ ఏమీ మాట్లాడలేదు. నెమ్మదిగా తలెత్తి, ఎదురుగా... చక్కటి అలంకరణతో కుందనపు బొమ్మలా కూర్చొని ఉన్న పెళ్లికూతురు 'వాణి' వంక ప్రశాంతమైన చిరునవ్వుతో చూశాడు.



సరిగ్గా అదే సమయానికి 'వాణి' కూడా తలెత్తి 'వంశీ' వంక చూడడంతో ఇద్దరి చూపులూ ఒకేసారి కలుసుకున్నాయ్. క్షణకాలం ఇద్దరి మనసుల్లోనూ ఏదో చిరుస్పందన...!

"ఏమ్మా... నీకు వంట బాగా చేయడం వచ్చా?" క్యాజువల్‌గా అడిగాడు వెంకట్రావు.

ఆ మాటలకి కంగారుపడుతూ చూపులు తిప్పుకుని వాణి ఏదో అనబోయేంతలో...

"ఓ... బ్రహ్మాండంగా చేస్తుంది బావగారూ...! అంతేకాదు... ఇంటిని కూడా అందంగా అలంకరించి నీట్‌గా ఉంచుతుంది. ఏ వస్తువు ఎక్కడ పెట్టాలో... ఏ టైంలో ఏ పని చేయాలో అన్నీ తెలుసు... అన్నీ వచ్చు!" కూతురు గురించి గొప్పగా చెప్పుకున్నాడు గోపాలం.

"ఊఁ... ఇంకా ఏమేం వచ్చో చెప్పండీ?"

"కుట్లూ, అల్లికలు కూడా వచ్చు బావగారూ! కంప్యూటర్ కూడా నేర్చుకుంటోంది. ఇంకా చెప్పాలంటే... వినే వాళ్లుండాలే గానీ, కబుర్లు మాత్రం తెలుగు టీ.వీ. యాంకర్‌లా చెబుతుంది." నవ్వుతూ అన్నాడు గోపాలం.

వెంకట్రావు, సావిత్రమ్మలు కూడా సరదాగా నవ్వేసారు ఆ మాటలకి.

"ఒరే అబ్బాయ్... అమ్మాయి మాకు బాగా నచ్చింది. మరి నీక్కూడా నచ్చితే..." కొడుకు భుజం దగ్గరగా వంగి అన్నాడు వెంకట్రావు.

ఏదో ఆలోచిస్తున్న వంశీకృష్ణ తలెత్తాడు.

గోపాలం ముఖంలోకి చూస్తూ అడిగాడు-

"మీ అమ్మాయితో కాసేపు పర్సనల్‌గా మాట్లాడాలనుకుంటున్నాను."

అంతే... అది వినగానే ఇటు వెంకట్రావు, అటు గోపాలం ఒకేసారి ఉలిక్కిపడ్డారు.

వాణికి కూడా గుండె ఝల్లుమంది.

వెంకట్రావుకి తెలుసు.... కొడుకు ఏం మాట్లాడాలనుకుంటున్నాడో! ఏదైతే జరక్కూడదనుకున్నాడో అదే జరిగింది. ఇప్పటివరకూ చూసిన సంబంధాల్లో ప్రతీదీ ఇలా 'పర్సనల్'గా మాట్లాడ్డం వల్లే తప్పిపోయాయ్. అందరికీ నచ్చిన సంబంధం... కనీసం ఇదైనా కుదురుతుందనుకుంటే... ప్చ్.... ఇది కూడా! ఇక అయినట్లే... వీడికి జన్మలో పెళ్లి కాదు!

"వంశీ... అమ్మాయితో పర్సనల్‌గా మాట్లాడే విషయాలేముంటాయ్? అదేదో ఇక్కడే... అందరిముందే మాట్లాడొచ్చు కదా!" అన్నాడు వెంకట్రావు కొడుకుకి నచ్చజెప్పే ధోరణిలో.

కానీ ... గోపాలం వారించాడతణ్ణి.

"ఫర్లేదు బావగారూ! ఇది మనతరం లాగా రేడియో, టీవీ.ల కాలం కాదు... కంప్యూటర్లూ, ఇంటర్నెట్‌ల కాలం! అయినా... అన్నీ కుదిరితే కలిసి కాపురం చేయాల్సిన వాళ్లు వాళ్లే కాబట్టి ఆ మాత్రం పర్సనల్‌గా మాట్లాడుకోవడం మంచిదేలేండి!" అని సర్దిచెప్పి, కూతుర్ని చూస్తూ అన్నాడు -

"అమ్మాయ్ వాణీ... లే... అబ్బాయిని ఆ పక్క గదిలోకి తీసుకెళ్లు!"

లేచారిద్దరూ.

000

"ఎంతసేపలా నేలచూపులు చూస్తారు? నా వైపు కూడా చూడండి!"


తలెత్తి బెదురుగా చూసింది వాణి.

ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండా సూటిగా అడిగాడు వంశీ-

"సిన్సియర్‌గా చెప్పండి... నేను మీకు నచ్చానా?"

# వీణావేణు గానం

ఎస్వీ. కృష్ణ జయంతి



చప్పున చూపులు వాల్చేసి తలూపింది.

"ఊహూఁ... అలా తలూపితే నాకర్థం కాదు. మాటల్లో చెప్పండి... నచ్చానా, లేదా?"

కళ్లెత్తి అతడి ముఖంలోకి ఓరగా చూస్తూ లో స్వరంతో చెప్పింది -

"నచ్చారు...!"

"అంటే... ఏ మాత్రం? 'ఏదో ఫర్లేదు' అన్నట్టుగానా? లేక... బాగా నచ్చానా?"

ఒక్కసారిగా ఆమె బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. ఉద్వేగంతో అదురుతున్న తన పెదవుల్ని మునిపంట అదిమిపెడుతూ మౌనంగా ఉండిపోయింది.

"చెప్పండీ..." లో స్వరంలో రెట్టించాడు.

ఆల్చిప్పల్లాంటి కనురెప్పలు తెరిచి అతడి కళ్లలోకి ఓసారిచూసి చప్పున వాల్చేస్తూ ...

"బాగా నచ్చ్..." ఉబికి వచ్చే సిగ్గు ఆమె మాటల్ని పూర్తి కానీయలేదు.

అంతలో ... హఠాత్తుగా అడిగాడు వంశీ -

"మీకు వీణ వాయించడం తెలుసా?"

ఉన్నట్టుండి అతడలా అడిగేసరికి ఏం చెప్పాలో తెలీలేదామెకి. అయోమయంగా చూసిందతడి వంక.

"చెప్పండి... మీకు వీణ వాయించడం వచ్చా?" అడిగాడు మళ్లీ.

నిజం చెప్పాలో, అబద్ధం ఘెప్పాలో తెలీక గింజుకులాడిందామె మనసు.

"రర్... రాదండీ!" అప్రయత్నంగా నిజమే చెప్పింది.

ప్రసన్నంగా చూసాడు వంశీకృష్ణ.

"మీపేరు వినగానే మీకు వీణ వచ్చేమో అనుకున్నాను... రాదని నిజాయితీగా చెప్పినందుకు చాలా థాంక్స్!" అని ఓ క్షణమాగి, ఆమె ముఖంలోకి సూటిగా చూస్తూ "ఈ పెళ్లి నాకిష్టం లేదంటే ఎలా ఉంటుంది?"

భయంతో రెపరెపలాడాయి ఆమె కళ్లు.

"అదీ... మరీ..." అంటూ ఏదో చెప్పబోయింది.

"వాణీగారూ... నేను మీకు నచ్చానని చెప్పారు. మరి... మీరూ నాకు నచ్చాలి కదా?!" అన్నాడు ఆమెనే దీక్షగా పరిశీలిస్తూ.

"అవు"నన్నట్లుగా మౌనంగానే తలూపింది.

"మీరు నాకు నచ్చారు. కానీ, వీణ వచ్చి వుంటే ఇంకా నచ్చేవారు..." అన్నాడు.

తడబాటుని దాచుకోవడానికి ప్రయత్నిస్తూ అంది వాణి -

"నిజమే... నేర్చుకుని ఉన్నట్లయితే బాగుండేది!"

"గుడ్... ఆ ఆలోచన వచ్చినందుకు చాలా సంతోషం! ఇప్పుడు నేర్చుకుంటారా?"

"ఇప్పుడా...?" కంగారుగా అంది.

"ఔను..."

"ఊఁ... నేర్చుకుంటాను."

"ఎన్నాళ్లు పడ్తుంది?"

## ఎప్పుడో, ఏమిటో?

నటి ఐశ్వర్యారాయ్ లండన్‌లో ఆంగ్లచిత్రం 'బ్రైడ్ అండ్ ప్రెజుడిస్' షూటింగుల్లో చాలా బిజీగా వుంది. ముంబయిలో ఐశ్ తాజా ప్రియుడు వివేక్ ఒబెరాయ్ కాలు విరగ్గొట్టుకుని మంచాన పడున్నాడు. లండన్‌లో వున్న ఐశ్, ముంబయిలో వివేక్ తమ పెళ్లికి ఏర్పాట్లు చేస్తున్నాడని విని, ఫోన్‌లో మెత్తగా తల వాచేలా చీవాట్లు పెట్టిందట. ఇంతకూ, పెళ్లి కొడుకు వివేక్ కూడా కాకపోతే, ఇంకెవరో? ఎవరికీ అంతు పట్టటం లేదు.



"ఒక నెల...! కాదు, కాదు... రెండు... మూడు... నెలల్లో నేర్చుకుంటానండీ!"

నవ్వుతూ చూసాడు వంశీకృష్ణ.

"రెండునెలల్లో రాదు. రేపట్నుంచి నేర్చుకోవడం మొదలుపెట్టినా కనీసం ఓ ఆర్నెల్లయినా పడుతుంది. మీకిష్టమైతే వీణ నేర్చుకోవటం ప్రారంభించండి." అని ఓ క్షణమాగి, ఆమె కళ్లలోకి చూస్తూ మళ్లీ అన్నాడు -

"మా అమ్మానాన్నలతో పాటు నాక్కూడా మీరు చాలా నచ్చారు. అయితే... నాకు వీణ అంటే చాలా ఇష్టం. వీణ వాయించడం వచ్చిన అమ్మాయినే పెళ్లి చేసుకోవాలని నా కోరిక! మీకిష్టమైతే వీణ నేర్చుకోండి. లేదా ... నా ఈ కోరిక మీకభ్యంతరంగా ఉంటే మీరు మరో సంబంధం చూసుకోవచ్చు. ఏమంటారు?"

బదులివ్వలేదామె. మౌనంగా ఉండిపోయింది.

కొద్ది క్షణాలు వేచి చూశాక... ఆమె మౌనాన్ని అర్థం చేసుకున్నవాడిలా "సరే..." అంటూ 'ఇక వెళ్తా' నన్నట్లుగా తల ఊపి అక్కణ్నుంచి కదిలాడు.

అతడు రెండడుగులు వేసాడో, లేదో...

"ఒక్కమాట..." కంగారుగా అనేసింది వాణి.

వెళ్తున్నవాడల్లా ఆగి, వెనక్కి తిరిగి చూశాడు ఆమెవంక.

మనసులోని సంశయాన్ని నివృత్తి చేసుకుంటున్నట్లుగా అడిగింది -

"మరి... ఈ ఆర్నెల్లలోగా వీణ వచ్చిన అమ్మాయెవరైనా పెళ్లిచూపుల్లో మీకు తారస పడితే?"

బిగ్గరగా, హాయిగా నవ్వాడీసారి. ఆమె వంక అపురూపంగా చూస్తూ చెప్పాడు వంశీ-

"ఆ అనుమానం అక్కర్లేదు. ఈరోజు నుంచి ఓ ఆర్నెల్లపాటు నేనసలు పెళ్లి చూపులకే వెళ్లను... సరేనా?!"

000

ఇదెక్కడి విడ్డూరమండీ?! ఎక్కడైనా అబ్బాయి తరఫువాళ్లు కట్నం కాస్త ఎక్కువిమ్మనీ, లాంఛనాలు భారీగా జరపమనీ, కానుకలుగా అవీ, ఇవీ సమర్పించుకోవాలంటూ గొంతెమ్మ కోర్కెలు కోరటం విన్నాం కానీ..., ఇలా 'వీణ' నేర్చుకోమనీ, లేదంటే వేరే సంబంధం చూసుకోమనే వాళ్లని మాత్రం ఇప్పటివరకూ నేనెక్కడా చూళ్లేదు!" బుగ్గలు నొక్కుకుంటూ ఆశ్చర్యంగా అంది శాంతమ్మ.

గోపాలం విసుగ్గా చూసాడు.

"సర్లే... సర్లే...! ఇప్పుడేమీ మించిపోలేదు. ఏదో... మంచి కుటుంబం, ఒక్కగానొక్క కొడుకు... అబ్బాయి కూడా మంచి ఉద్యోగంలో ఉన్నాడు... బుద్ధిమంతుడు, గుణవంతుడని తెలిసి ఈ సంబంధం కుదిరితే బావుణ్ణనుకున్నాం. కానీ... కుర్రాడికి వేవకాయంత వెర్రి కూడా ఉన్నట్టుంది, లేకపోతే ... వీణలూ, తంబూరాలూ, తబలాలూ వాయించడం వచ్చి ఉండాలనే పిచ్చి కండీషన్లు పెడతాడా? వేరేదేదైనా మంచి సంబంధం చూడమని మధ్యవర్తికి చెబుతాన్లే!" అన్నాడు భార్యతో.

అప్పటికిగ్గాని శాంతమ్మ శాంతించ లేదు.

"అదీ... ఆ పని చేయండి. లేకపోతే ఆరునెలలపాటు ఆగడమేంటి?... ఈ ఆరు నెలలూ, వీణలూ, వయొలిన్లూ నేర్చుకోవడమేంటి? వేరే సంబంధం నిశ్చయంచేసి నెల్రోజుల్లోగా ఏకంగా వాణి పెళ్లి శుభలేఖ పంపుదాం వీళ్లకి!" తనూ పంతంగానే అంది.

లోపలి గదిలోవుండి వాళ్లమాటలు వింటున్న వాణి హృదయంలో ఏదో అలజడి...!

అసలీ సంబంధం గురించి మధ్యవర్తి ద్వారా విన్నప్పుడే అమ్మానాన్నలతో పాటు తనకీ ఆసక్తి కలిగింది. ఆ తర్వాత 'వంశీ' ఫొటో చూసిన తర్వాత మనసు మృదు మధురంగా స్పందించింది.

తన ఫొటో చూసి వంశీ కూడా ఇష్టపడ్డాడని తెలిసి మరింత సంతోషించింది.

వంశీని తనక్కాబోయే భర్తగా ఊహించుకుంటూ కలల్లో తేలిపోయింది... చీకటి మేఘాలకి కలల పారాణి రాస్తూ మురిసిపోయింది! మెడ, నడుము..., ఎద, పెదవి వంపుల్లో మృదువుగా తడిమి తడిమి చూసుకుంటూ 'అతని' స్పర్శని ఊహించుకుంటూ పులకించిపోయింది. ఆ పులకింతల గిలిగింతలకి వింతగా త్రుళ్లిపడింది.

దాన్నంతా తుడిచేస్తున్నట్లుగా "వీణ నేర్చుకుంటేనే పెళ్లి!" అన్న కండిషన్ పెట్టాడా మానస చోరుడు.

'వాణి'కి వీణియ తోడైతే మధుమాసం కాదా - అన్న వసంతుడు అల్లంత దూరాన నిలబడి కవ్విస్తూంటే ఏం చేయగలదీ సౌమ్యసీమ?

అప్రయత్నంగానే 'వాణి' పెదవుల్లో చిరుమెరువు ... నవ్వుకి భాష్యం వచ్చినట్లు ... అస్పష్టంగా ఉచ్ఛరించాయవి -

'వం...శీ...'

అంతే... ఓ నిశ్చయాని కొచ్చినట్లుగా గభాల్న లేచి గబగబా గదిలోంచి బయటకొచ్చింది.

ఏవేవో సంబంధాల గురించి మాట్లాడుకుంటూ... అందులో ఏది స్థిరం చేద్దామా... అని చర్చించుకున్న తల్లిదండ్రులతో సీరియస్‌గా అంది వాణి -

"అమ్మా, నాన్నా... నేను వీణ నేర్చుకోవాలను కుంటున్నాను... రేపట్నుంచే!"

000

ఆరు నెలల తర్వాత....

"వాణి' వేదనకీ, 'వీణ' సాధనకీ ఫలితం దక్కింది.

వంశీకృష్ణతో ఆమె వివాహం అత్యంత వైభవంగా జరిగిపోయింది.

కోరుకున్న వరుడికోసం అతడు కోరుకున్న ఆశని తీర్చే శ్వాసని నింపుకొని, మొదటిరాత్రి... తడబడే అడుగులతో అతడి ఎద గదిలోకి అడుగుపెట్టింది వాణి.

గదిలో...'శృంగార సంగ్రామం' కోసం అలంకరించి సిద్ధంగా ఉంచిన వట్టె మంచం ప్రక్కన వీణ ముందు కూర్చొని దాంట్లో రాగాలు పలికించడానికి పాట్లు పడుతున్న వంశీని చూడగానే ఫక్కుమని నవ్వింది వాణి.

ఆమెని చూసి, లేచి దగ్గరగా వచ్చాడు వంశీ.

తనవంకే తదేకంగా చూస్తున్న అతడి కళ్లలోకి చూడలేక సిగ్గుతో తలవాల్చుకుంది వాణి. చూపుడు వేలితో ఆమె చుబుకం పట్టుకొని పైకెత్తాడు.

"ఇంతకాలం నిన్ను కష్ట పెట్టినందుకు నామీద కోపంగా ఉందా?" ఆమె కళ్లలోకి చూస్తూ ఆప్యాయంగా అడిగాడు.

ఆ లాలనకి వివశురాలై, 'లే'దన్నట్లుగా తల అడ్డంగా ఊపింది.

ఆమె చేతిలోని పాలగ్లాను తీసుకొని పక్కనపెట్టి... ఆమె చేయి అందుకొని తన ముఖానికి దగ్గరగా తెచ్చుకుంటూ తెల్లగా, నాజూకుగా ఉన్న ఆమె చేతివేళ్లని పెదవులతో మృదువుగా స్పృశించాడు.

ఝల్లుమంది... వాణి దేహంలోని అణువణువూ.

"నిన్ను వీణ నేర్చుకోమని ఎందుకు చెప్పానో తెలుసా?" ఆమె మెడమీద చుబుకం ఆన్చి చెవిలో గుస గుసలాడినట్లుగా అడిగాడు.

"ఊహుం...!" అంది తెలీనట్లుగా.

"ఈ విషయం ఎప్పుడూ ఆలోచించలేదా?"

తల అడ్డంగా ఊపుతూ "మీకు వీణ అంటే ఇష్టమని చెప్పారుగా?" అంది అమాయకంగా.

ఆమె వంక తేరిపార చూసాడు వంశీ...

సిగ్గుతో ఎర్రబడిన చెక్కిళ్లు, కంపిస్తున్న అధరాలు, ఉచ్ఛ్వాస - నిశ్వాసల ఊర్పులతో ఎగిసిపడుతున్న వక్ష ద్వయం, నేలని గట్టిగా నొక్కి అదుముతున్న కాలివేళ్లు... ఆమె తనువే మోహనవీణలా అనిపించింది. అప్రయత్నంగా తన కుడిచేతిని ఆమె చీర కుచ్చెళ్ల మీద వేసాడు.

మిగతా 57వ పేజీలో...


జీర్ణకోశం, కాలేయం, ప్యాంక్రియాస్, పిత్తాశయం (గాల్ బ్లాడర్), మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధి కావచ్చు!

- తీవ్రమైన కడుపు నొప్పి
- రక్తంతో కూడిన వాంతులు
- నీటి విరోచనాలు
- కడుపు ఉబ్బరం (నీరుచేరడం)
- వాంతులు
- మలంలో రక్తం
- కడుపులో మంట / ఆకలిలేకపోవుట



ఉదరం
కోలోరెక్టల్
మూత్రపిండాలు
కాలేయం
ప్యాంక్రియాస్



ఆకస్మికంగా వచ్చే కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో బాధపడే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నది. గుండెపోటు, ఆకస్మికంగా వచ్చే ఇతర జబ్బులకన్నా ఇవి ఎక్కువ అవుతున్నాయి. ఉదరకోశ వ్యాధులు ఏ వేళలోనైనా, ఎవరికైనా ఆకస్మికంగా వచ్చే ప్రమాదముంది. అప్పుడు మీకు కావాల్సింది సురక్షితమైన, ఖచ్చితమైన తక్షణ చికిత్స. అలాంటి అత్యవసరవేళల్లో గ్లోబల్ హాస్పిటల్స్ మీకు అండగా నిలుస్తుంది. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన సీనియర్ డాక్టర్ల సహకారంతో 24 గంటలూ వైద్య సౌకర్యాలు అందిస్తుంది.

EMERGENCY 24 SERVICE

- 24 గంటలు అందుబాటులో సీనియర్ స్పెషలిస్టు డాక్టర్లు, సర్జన్లు.
- బ్లడ్ బ్యాంకు, అధునాతన ల్యాబ్, ఇమేజింగ్ సౌకర్యాలు.
- ప్రపంచస్థాయి సౌకర్యాలతో ఆపరేషన్ థియేటర్, ఇన్‌టెన్సివ్ కేర్.
- క్రిటికల్ కేర్, గ్యాస్ట్రోఎంట్రాలజీ, సర్జికల్ స్పెషలిస్టుల సమిష్టికృషి.

EXCELLENCE THROUGH TEAM WORK

అందుకే .... ఉదర సంబంధ వ్యాధుల చికిత్సలో గ్లోబల్ హాస్పిటల్స్ ప్రత్యేక స్థానం పొందింది.
సంప్రదించండి ఫోన్ : 23234567, 94404 34567

అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలకోసం ప్రత్యేకంగా దేశంలోనే ప్రప్రథమంగా ఏర్పాటైన గ్లోబల్ హాస్పిటల్స్ ఇప్పటికే కాలేయం, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు ఎన్నో విజయవంతంగా చేసింది.

గుర్తింపు:
ఇ.ఎస్.ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
ఎ.పి. ట్రాన్స్‌కో, ఎ.పి.జెన్ కో,
సి.పి.డి.సి.ఎల్ బి.డి.ఎల్, ఎన్.ఎం.డి.సి

GLOBAL HOSPITALS
Medical excellence through Teamwork

సి.జి.హెచ్.ఎస్, ఆరోగ్య భద్రత,
దక్షిణమధ్య రైల్వే,
సింగరేణి కాలరీస్
మరెన్నో ప్రముఖ సంస్థలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, లివర్ డిసీజస్, రీనల్ డిసీజస్, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, కోలోరెక్టల్ సర్జరీ, అంకాలజీ
జాయింట్ రీప్లేస్‌మెంట్ అండ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్
లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) వెబ్ సైట్: www.theglobalhospital.com

TIME & SPACE

47వ పేజీ తరువాయి...

"ఆఁ..." అంటూ ఒకింత భయం, కించిత్ కంగారు, కాదనలేని నిస్సహాయత మిళితమైన స్వరం అసంకల్పితంగా ఆమె నోటినుంచి వెలువడింది.

అది అతడిలోని 'కోరిక'ని మరింత రెచ్చగొట్టింది.

ఆమె నడుంచుట్టూ చేయి బిగించి చటుక్కున దగ్గరకి లాక్కున్నాడు. ఆ తాకిడికి అతని ఛాతీకి తగిలిన ఆమె స్తనభాగపు ఒత్తిడి ఇద్దరిలోనూ కాంక్షని రగిలించింది. అంతే... ఆ తర్వాత నిట్టూర్పుల వడగాల్పులే వారి చర్యలకు అగరు ధూపాలయ్యాయి.

అరగంట తర్వాత...

శృంగార సమరాంగణపు మలిమలుపులో ఆయాసపడుతూ ఆమె చెవిలో గుసగుసలాడాడతడు -

"ఎలా వుందీ...?"



"ఊహూఁ... చెప్ప లేను...!" అంది మైమరపుతో.

"వీణాపాణివి కదా... ఈ అనుభూతికి ఏ రాగం సరి పోతుందో చెప్పు!"



చెప్పింది.

చూపుడు వేలితో ఆమె పెదవులపై రాస్తూ "ఇదేమిటి?" అనడిగాడు.

"అధరాలు!" చెప్పింది.

తన చేతిని ఆమ నాభి మీదుగా మరికాస్త కిందికి పోనిచ్చి "మరి - ఇవి...?" అనడిగాడు.

గిలిగింతలో పులకించిపోతూ... "అవికూడా..." అంటూ చెప్పబోయి చప్పున ఆగిపోయింది సిగ్గుతో.

కొంటెగా నవ్వాడు వంశీ. తల వంచి ఆమె పెదవులపై గాఢంగా ముద్దుపెట్టుకొని ఆమె చెవిలో ఏదో అడిగాడు మళ్లీ.

"వేణువు!" అంది వాణి... సిగ్గుతో మరింత ముడుచుకుపోతూ.

"గుడ్... నిన్ను వీణ నేర్చుకోమన్నది ఇందుకే! నిలువుటధరాల మధ్య "వేణువు" ఊపిరి గానమై నీలో ధ్వనిస్తూంటే... నీ దేహం చూడు... ఎలా స్వరాలు పలుకుతోందో!" మత్తుగా అన్నాడు.

వాణి చిత్రంగా చూసిందతడి వంక.

"అవును వాణీ!... నీలోని అనుభూతులకి నీవు వదిలే ఒక్కో నిట్టూర్పు ఒక్కో రాగంలా విన్పిస్తోంది నాకు! ఈ అనుభవం ఎంత బావుందో కదూ?!"

వాణికి మెల్లి మెల్లిగా అతడి భావం అర్థమవసాగింది.

చెప్పసాగాడు వంశీ -

".... ప్రకృతికి సముద్ర ఘోష, పవనాల హోరు, పక్షుల కిలకిలలు, సెలయేటి గల గలలు అలంకారాలు కాబట్టే... ఎప్పుడు చూసినా ఆహ్లాదంగా ఉంటుంది, ఆనందం కలుగుతుంది. అలాగే భార్యాభర్తల మధ్య జీవితాంతం అనుభూతించే కళ... శృంగారం! రోజులు గడిచేకొద్దీ అదేదో 'రొటీన్ వ్యవహారం'లా కాకుండా జీవితాంతం శృంగారంలోని ప్రతీక్షణం రసవత్తరంగా ఉండాలి..., రసాస్వాధన చేయగలగాలి. లలిత కళల్లో ఏదో ఒకదాంట్లో దంపతులకి ప్రవేశం ఉంటే... ఇదిగో... ఇలాంటి శృంగార ఘట్టాల్లో మనను అసంకల్పితంగానే 'ట్యూన్' అవుతుంది ..., మాంఛీ 'మూడ్' క్రియేట్ అవుతుంది... ప్రతిచర్యా అద్భుతంగా అన్పిస్తుంది..., ప్రతి కదలికా గొప్ప అనుభూతినిస్తుంది...!"

"అయితే... ఏదైనా ఒక కళలో ప్రవేశం సాధిస్తే సరిపోతుంది కదా...! వీణ మాత్రమే నేర్చుకోవాలన్న కండిషన్ ఎందుకుపెట్టారు?" సాలోచనగా చూస్తూ అడిగింది వాణి.

"నిజమే...! అందుకు మూడు కారణాలున్నాయి. ఒకటి... స్త్రీ దేహమూ, వీణ ఆకారమూ ఒకేలా ఉంటాయి. రెండు... నేను వీణ మాత్రమే నేర్చుకున్నాను. ఇక, మూడు..." అంటూ ఓ క్షణం ఆగాడు.

"ఊఁ... మూడు?" ఆసక్తిగా అడిగింది.

చెప్పాడు.... "నేను మాంచి వైణికుడిని! ఏ తీగెని ఎక్కడ నొక్కితే ఏ స్వరం పలుకుతుందో..., ఎంత బలంగా, ఎంత సుతారంగా సవరిస్తే ఏ గమకం వినిపిస్తుందో నాకు బాగా తెలుసు." అంటూ ఆమె కళ్లలోకి చిలిపిగా చూసి నవ్వాడు.

అతడన్నది వాణికి వెంటనే అర్థం కాలేదు. ఆ తర్వాత అర్థమై "ఛీ..." అంది.. సిగ్గుతో ఎర్రబడ్డ ముఖాన్ని రెండు చేతుల్తో కప్పేసుకుంటూ.

"అలా ఎర్రవడతావేంటీ... నేనిప్పుడు కచేరీ చేయాలనుకుంటూంటే...?" అన్నాడు మరింత కవ్వింపుగా.

గబుక్కున చేతులు తీసేసి "ఏమిటీ... మళ్లీనా?" అంది ఆశ్చర్యంగా.

"ఇంకా నయం...! ఇందాక నేను వీణని శ్రుతి చేసానంతే! ఇప్పుడిక కచేరీ మొదలెట్టాలి!!" అన్నాడు అమాయకంగా.

"ఛీ..." అంటూ సిగ్గుల మొగ్గయిపోతూ మళ్లీ ముఖం దాచుకుంది... అయితే ఈసారి తన చేతుల్లో కాదు -

... అతడి కౌగిలిలో!

■

## ఎందుకొద్దంది?

దీపక్ శివ్‌దసాని చిత్రం 'జూలీ'లో చేసేందుకు బాలీవుడ్ నటి సుమన్ రంగనాథన్ తిరస్కరించిందట. ఎందుకని ఎవరో అడిగితే, "నేహాధూపియా స్నేహితురాలి పాత్ర చేయమన్నారు. నేహాది ఓ వేశ్య పాత్ర. అంటే నేను కూడా అలాంటిదే చేయాలిగా! 'మార్కెట్'లో ఒక కాల్ గర్ల్ పాత్ర చేశాను. అలాంటిదే మళ్లీ చేస్తే బోర్ అని వద్దన్నా. వెరైటీ పాత్ర ఇస్తే చేసేందుకు నేనరెడీ!" అంటూంది సుమన్.